ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :112 సోమవారం ఫిబ్రవరి 16 2026, పేజీలు - 4 వేల :

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# గతంలో సీనియర్ అసిస్టెంట్ జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇప్పుడు తానే చక్రం తిప్పుతున్నారు...


**-ఏజెంట్ల దందాతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అండ?**
**-ఏజెంట్లతోనే పని కాసులు కొట్టు రిజిస్ట్రేషన్ పట్టు ?**
**-అంటున్న ఆ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్?**
**-జనగామ జిల్లా జనగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పర్యవేక్షణలో రిజిస్ట్రేషన్ల దందా?**
**-డాక్యుమెంట్ రైటర్లని బినామీలుగా చేసుకోని జనగామ జిల్లాలో రికార్డు స్థాయిలో వసూళ్లు సీనియర్ అసిస్టెంట్ ?**
**-పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లు జిల్లాలో గుసగుసలు**
**-కాసుల కోసం 100 మార్గాలు సృష్టించిన జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్**
**-కాసుల కోసమే రాబందుల్లా ఎదురు చూస్తున్న కార్యాలయ సిబ్బంది ? అందరికీ సమర్పించుకోవాల్సిందే అంటున్న సీనియర్ అసిస్టెంట్ ?**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా:కార్యాలయం మాటున దుకాణాలు కలిసొస్తున్న ఆన్ లైన్ లోసుగులు?వివాదం ఉంటే చాలు మరీ సంతోషం గుంజుడే గుంజుడు పులి తలలో జింక మెడ పెట్టినట్లే కొసమెరుపు ఏమిటంటే అన్నీ వున్న ఏదో ఒక పొర పాటును చూపించి ఇక గుంజుడే అలవాటుగ మార్చుకున్న సీనియర్ అసిస్టెంట్వినడానికి వింతలా అనిపిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కస్టమర్ కంటే ఇక్కడ ఏజెంట్లే ఎక్కువ వున్నారు అని అడిగితే మేమేమి చేయాలి అంటూ కస్సు బుస్సు మీరు ప్రజలని అడగండిఎందుకు ఏజెంట్లని తెచ్చుకున్నారో అంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ చిందులు మరి డాక్యుమెంటేషన్ తెలువక ఏజెంట్ ని పెట్టుకున్నారు అయితే మరి మీ కార్యాలయంలో బహిరంగ లావాదేవీలు జరుపుతున్నారు అది ఏమిటి అంటే చింత చచ్చిన పులుపు చావలేదు అన్నట్లుగా నువ్వు ఏం రాస్తావో పోయి రాసుకో అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్న ఆ జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆశ్చర్యం అనిపిస్తుంది పలు పత్రికలో కథనాలు వస్తున్న ఏసీబీ దాడులు జరుగుతున్న సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు విఫలమయ్యారు ఇంత వ్యవహారం జరుగుతున్న ఆ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తీరు మాత్రం మారడం లేదు యధా రాజ తథా అన్నట్లుగా వసూళ్ల దందా కొనసాగుతూనే ఉంది వసూళ్లలో పలువురు ప్రజా ప్రతినిదిలకు అధికారులకు సైతం వాటాలు ముట్ట చెబుతు తన స్థానాన్ని కాపాడు కుంటున్నట్లు చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ఏసీబీ అధికారులు నిఘా వహించి అక్కడ ఉన్న సీసీ ఫుటేజీ నీ సైతం పరిశీలించి చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో వేచి చూడండి అతి త్వరలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో


ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
మన ప్రజాప్రతినిధి
దళారులతో పోతే కానీ రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం
ఆ జనగామ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
జనగామ జిల్లా జనగామ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లు! పర్వం దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహం జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్న చిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు. ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఆరోపణ వెల్లువెత్తుతున్నాయి..అధికారులదళారుల కుమ్మక్కుతో ద్రొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..





ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :112 సోమవారం ఫిబ్రవరి 16 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# రాయికోడ్ లో...
# రెవెన్యూ అధికారుల లీలలు

- సంగారెడ్డి జిల్లాలో బంగారు బాతు గుడ్డుల మారిన ఓ భూమి
- జమాల్ పూర్ సర్వే నెంబర్39 రెవెన్యూ అధికారులకు ఒక వరం
- దొంగలు దొంగలు కూడి గట్లు పంచుకుంటున్నారనే విమర్శలు
- రాయికోడ్ మండలంలో పైసలిస్తే తప్ప ఫైళ్లు కాదులుతలేవనే ఆరోపణలు
- అక్కడ 237 ఎకరాల భూమి 350 ఎకరాలున్నట్లు రిజిస్ట్రేషన్ లు
- ధరణి కి ముందు ఒక మహిళా విఆర్ఓ, ఓ ఆర్ఐ అందినకాడికి దండుకున్నారనే ఆరోపణలు
- పంచనామా చేయల్సిన అధికారి చేయకుండా మరో అధికారితో నిర్వహణ
- రియల్ ఎస్టేట్ లో ఉన్న ఒక ప్రతిపక్ష ప్రజాప్రతినిధితో చేతులు కలిపిన రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ కార్యాలయంలో బ్రోకర్ గా మారిన ఒక ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్
- చెప్పులు ఆరిగేలా తిరుగున్న అసలైన పట్టా బాధితలు
- పట్టాదారు ఒక్కరైతే, కబ్జాలో ఇంకొంకరు.తెల్చేదెన్నడు.?
- ఉన్నత అధికారులు స్పందించాలని విన్నపాలు

















మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి బ్యోరో :సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని జమాల్ పూర్ గ్రామ శివారు లోని 39 సర్వేనెంబర్ లో భూమిని కొనుగోలు చేసిన వారి ఫైళ్లు పైసలిచ్చినోళ్ళవి కదులుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మండలానికి వచ్చే ప్రతి రెవిన్యూ అధికారికి సదరు సర్వే నెంబర్ బంగారు బాతు ల మారింది. అందిన కాడికి వసూళ్లు చేయడం ఐతే పాసుబుక్ లు అందించడం లేదంటే బదిలీ పై మండలం నుంచి వెళ్లిపోవడం లాంటి పరిస్థితులు నెలకొన్నాయి. అస్సలు భూమి దేశ్ పాండే లకు సంబంధించి 237 ఎకరాలు ఉంటే 2018 సంవత్సరనికి ముందు అంటే ధరణి పోర్టల్ కు ముందు విఆర్వో కాలం నాటి మ్యాన్వల్ రికార్డ్ లో అప్పట్లో జమాల్ పూర్ రెవెన్యూ విలేజ్ కి విధులు నిర్వహించిన ఓ మహిళ విఆర్వో , ఓఆర్ఐ అందిన కాడికి దండుకుని రికార్డుల్లో ఉన్న భూమి కంటే 113 ఎకరాలు అదనంతో 350 ఎకరాలు ఉన్నట్లు పావులు కదిపారు. అప్పట్లో సబ్ రి జి స్ట్రే ష న్ అధికారులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది రియల్ బ్రోకర్లు కలిసి కొనుగోలు దారులను మోసం చేశారు. 2018 అనంతరం పూర్తి మోసాలు బయటపడ్డాయి. ఒక్కో డాక్యుమెంట్ తో డబుల్, త్రిబుల్ రిజిస్ట్రేషన్ లు చేశారు. ఆ క్రమం లో రియల్ బ్రోకర్లు, అధికారులు లక్షల్లో గడించారనే ఆరోపణలు ఉన్నాయి. భూభారతి పోర్టల్ లో రైతుల సమస్యలు పరిష్కరించడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు చేసే ప్రసంగాలు ఎక్కడా అమలు కావడం లేదు. 39 సర్వే నెంబర్ లలో గతం లో పలువురు కోటేశ్వరులు భూములను కొనుగోలు చేశారు. అప్పట్లో మధ్యవర్థులు ఒకె భూమిని ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ లు చేశారు. గతం లో సుబ్ రిజిస్ట్రార్, తహసీల్ కార్యాలయ సిబ్బంది కొందరు కార్యాలయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి కొనుగోలు దారులను నిండాముంచారు. ఇక ధరణి అనంతరం భూభారతి వచ్చిన కూడా మండలం లో విధులు నిర్వహించిన ఏ ఒక్క అధికారి బాధితులకు న్యాయం చేసేందుకు కనీస ప్రయత్నాలు చేయలేదు. పలువురు కోటేశ్వరుల ఫైళ్లు మాత్రం లక్షల్లో వసూలు చేసి నిబంధనలకు విరుద్ధంగా తహసీల్ కార్యాలయంలోని పలువురు కింది స్థాయి సిబ్బంది పలువురు అధికారులు ప్రొసీసర్ ను ఫాలో అవ్వకుండా, ఆర్డిఓ ను సైతం తప్పుదోవ పట్టించి ఫైళ్ళు మూవ్ చేయడానికి యత్నిస్తున్నట్లు స్థానికంగా ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. ఈ తతంగంలో కార్యాలయంలోని ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ తో పాటు ఓ ప్రతిపక్ష రాజకీయ పార్టీకి చెందిన సర్పంచ్ ఉన్నట్లు సమాచారం. సదరు సర్వే నెంబర్ లో భూమిని కొనుగోలు చేసి సమస్యల్లో చిక్కుకున్న చిన్న రైతులను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ప్రత్యేకంగా సదరు సర్వే నెంబర్ అవకతవకలపై పూర్తి అవగాహన ఉన్న ఓ అధికారి రెండో సారి రాయికోడ్ మండలానికి బదిలీ పై వచ్చి కాసుల కక్కుర్తిలో కోరుకుపోయినట్లు ప్రచారం జరుగుతుంది. బడా బాబుల ఫైళ్ళు కదలడం పై అధికారులను ప్రశ్నిస్తే మంత్రి పేషీ నుంచి ఆర్డర్స్ వస్తున్నాయని అందుకే కొన్ని భూ సమస్యలు పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని పొంతన లేని సమాధానం చెప్పుకొస్తున్నారు. సదరు సర్వే నెంబర్ లో భూ క్రయవిక్రయాలు చేసిన ఇరు పక్షాల మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్నా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహారిస్తున్నారనే విమర్శలున్నాయి. 39 సర్వే నెంబర్ లోని భూ సమస్య పరిష్కరించాలని కోరిన కొనుగోలు దారులను నెలల తరబడి కార్యాలయం చుట్టూ తింపుకుని అనుకున్న స్థాయి లో డబ్బు ముట్టిస్తేనే ఒకటి రెండు ఫైళ్ళు కదులుతున్నాయి. అదికూడా కోట్ల ఆస్తులు కలిగి ఉన్న కొనుగోలుదారులవే అవడం విశేషం. కార్యాలయం లోని ఇద్దరు అధికారులు, ఒక ఔట్ సోర్సింగ్ ఆపరేటర్ ఈ తతంగామంతా నడిపిస్తున్నట్లు మండలం లో చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నదాధికారులు మండల రెవిన్యూ అధికారులు, సిబ్బంది వ్యవహారం పై ప్రత్యేక నిఘా ఉంచి అసలైన భూ పట్టాదారులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మసకబారుతున్న స్థానిక రెవిన్యూ అధికారుల విధుల నిర్వహణ పై ప్రజలకు నమ్మకం కలిగిస్తారా లేదా బాడాబాబులకు రియల్ బ్రోకర్ లకు వత్తాసు పలుకుతూ అందిన కాడికి దండుకుంటారా అనేది వేచి చూడాల్సి ఉంది.

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

సోమవారం ఫిబ్రవరి 16 2026



## మధిరలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో భట్టి భేటీ

- క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం
- పట్టణాభివృద్ధిపై దిశానిర్దేశం



మధిర, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను అభినందించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో వ్యవహరించాలని కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేశారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని, ఎన్నికల హామీలను అమలు చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు.మధిర పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగింది.


## తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి ఉత్సాహం

- శైవ క్షేత్రాల్లో నామస్మరణ ఘోష
- భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయాలు




హైదరాబాద్, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతు న్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, కీసర, వరంగల్ ప్రాంతాల చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి.మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగుతున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కార్యక్రమాల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సంస్థలు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ పవిత్ర దినాన ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు ఆచారాలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

## చేతబావి నీరు సహజ స్వచ్ఛతకు ప్రతీక, ఆరోగ్యానికి మూలాధారం



ఫిబ్రవరి 16: (మనప్రజాప్రతినిధి): గ్రామీణ జీవితానికి ప్రాణాధారం చేతబావి నీరు ఒకప్పుడు ప్రతి గ్రామంలోనూ ప్రధాన తాగునీటి వనరుగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. ఇంటి పక్కనే ఉన్న బావి నుంచి బకెట్‌తో నీరు తీసుకోవడం గ్రామీణ జీవనంలో సాధారణ దృశ్యమని చెబుతున్నారు. చెరువులు, వాగులు ఎండిపోయినా చేతబావి నీరు కుటుంబాలకు ఆధారంగా నిలిచేదని పేర్కొంటున్నారు. ఈ నీరు కేవలం అవసరమే కాదు, ఒక సంస్కృతి భాగమని నిపుణులు అంటున్నారు. సహజ శుద్ధి, భూగర్భ జలాల ప్రాధాన్యం భూమిలోకి జొరబడే వర్షపు నీరు సహజంగా వడపోతకు లోనై భూగర్భ జలాలుగా మారుతుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. చేతబావి ద్వారా తీసే నీరు సహజంగా చల్లగా, తేలికగా ఉండటానికి ఇదే కారణమని పేర్కొంటున్నారు. అయితే ప్రస్తుతం రసాయనాల వినియోగం, కాలుష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల నాణ్యత తగ్గుతున్నదని హెచ్చరిస్తున్నారు.- ఆరోగ్య పరంగా జాగ్రత్త అవసరం చేతబావి నీరు స్వచ్ఛంగా కనిపించినప్పటికీ, కాలుష్యం లేదా సూక్ష్మజీవుల కలుషితం ఉండే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. తాగునీటిగా వినియోగించే ముందు నీటిని మరిగించడం లేదా శుద్ధి చేయడం మంచిదని చెబుతున్నారు. బావి చుట్టూ పరిశుభ్రత పాటించడం, చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచిస్తున్నారు. నీటి సంరక్షణలో ప్రజల బాధ్యత భూగర్భ జలాల స్థాయి పడిపోతున్న నేపథ్యంలో చేతబావుల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులు, నీటి వినియోగంలో మితవాదం పాటిస్తే భవిష్యత్తు తరాలకు కూడా స్వచ్ఛమైన నీరు అందుతుందని పేర్కొంటున్నారు. చేతబావి నీరు ఒక ప్రకృతి వరం; దాన్ని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్
- పారదర్శకంగా మేయర్, చైర్మన్ ఎన్నికలు జరపాలని డిమాండ్




హైదరాబాద్, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ముప్పై శాతానికి పైగా ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు మున్సిపాలిటీలు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలను తన వద్ద ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్, హోం, విద్యా శాఖలను తన వద్ద ఉంచుకోవడంతో అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండటంతో ఆస్తి వ్యాపారం పూర్తిగా పడిపోయిందని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికలను వారం రోజుల్లోనే ముగించారని, అభ్యర్థులను ఎంపిక చేసుకునే సమయం కూడా ఇవ్వలేదన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులను బయటపెట్టిన ఘటనలు జరిగాయని ఆరోపించారు.వికారాబాద్ సభలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి చెప్పినా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. మోడల్ నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్ పోలీసులను దూషించారని, జగ్గారెడ్డి రౌడీషీటర్లతో వచ్చి హోంగార్డులను అవమానించారని పేర్కొన్నారు. శివకుమార్ యాదవ్ అనే సీఐకి ప్రెసిడెన్షియల్ అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారులపై దాడులు సహించబోమన్నారు. బీఆర్ఎస్‌కు 788 వార్డులు వచ్చాయని, తమ పార్టీకి 15 శాతం ఓట్లు వచ్చాయని ప్రచారం చేయడం తప్పుడు సమాచారమని ఆరోపించారు. కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విషం చిమ్ముతున్నాయని వ్యాఖ్యానించారు. 2020లో బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీలు గెలిచిందని, ప్రస్తుతం 36 మున్సిపాలిటీలు హంగ్‌లో ఉన్నాయని తెలిపారు. హంగ్ మున్సిపాలిటీలను ఏమైనా చేసి కాంగ్రెస్ గెలవాలని ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. చైర్మన్, మేయర్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.

## తలకోనలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతుల ప్రత్యేక పాల్గొనడం
- పట్టు వస్త్రాల సమర్పణ, తొలి అభిషేకంలో పాల్గొనడం
- భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలపై ఆదేశాలు

తలకోన, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): కూటమి ప్రభుత్వంలో తలకోనలో మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఎన్నడూ లేని విధంగా జరుగుతున్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన తలకోన సిద్ధేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.



తలకోనకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఆలయంలో నిర్వహించిన తొలి అభిషేక పూజలో పాల్గొన్నారు. అనంతరం బాలాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.



అనంతరం ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక పూజలు
- భోగ్ బండార్ నిర్వహణ



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. బంజారా సంప్రదాయాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బంజారా పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోరారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని పలువురు నాయకులు గుర్తు చేశారు.





కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్, పలువురు బంజారా పూజారులు, జాగృతి బంజారా నాయకులు పాల్గొన్నారు. బంజారా సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని తెలిపారు.సంత్ సేవాలాల్ ఆశయాల మార్గంలో సమాజ అభివృద్ధి కొనసాగాలని, యువత ఆయన బోధనలను అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.

## చిరువ్యాపారస్తులకు కూటమి ప్రభుత్వం భరోసా

విజయవాడ, ఫిబ్రవరి 15 (మనప్రజాప్రతినిధి): పొట్టకూటి కోసం కోవాబన్ను అమ్ముకుంటున్న సాధారణ పౌరుడిని కొందరు భయభ్రాంతులకు గురిచేయడం మంచిది కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు అన్నారు. ఈ ఘటన తర్వాత అనేక మంది చిరువ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. శివరాత్రి సందర్భంగా తాను వ్యాపారం చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని బాధ వ్యక్తం చేసిన బాధితుడికి వ్యక్తిగతంగా రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు.చిరువ్యాపారులు విక్రయించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించడానికి ఆహార భద్రతా అధికారులు ఉన్నారని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. వలి వంటి చిన్న వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సమాచార సాంకేతిక, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చిరువ్యాపారిపై జరిగిన దాడిని ఖండిస్తూ ప్రకటన విడుదల చేయడం ఆనందదాయకమన్నారు. ఈ ఘటనను మతం కోణంలో చూడకూడదని నాగబాబు విజ్ఞప్తి చేశారు. తక్కువ లాభంతో ఎక్కువ అమ్మకాలు చేస్తూ రోజువారీ ఖర్చులు నిర్వహించడం చిరువ్యాపారుల లక్ష్యమని పేర్కొన్నారు. పెద్దగా మూలధనం లేకపోయినా తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో కూడళ్లలో, జాతర్లలో చిన్న దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జిల్లా, కాప్రా,చర్లపల్లి: మేడ్చల్ జిల్లా ఉప్పల్ చర్లపల్లి డివిజన్ లో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వెంకట్ నాయక్,శేఖర్ నాయక్, సురేష్ నాయక్, శంకర్ నాయక్, విజయ్ నాయక్, రమేష్ నాయక్,రాజేష్ నాయక్, వినోద్ నాయక్, జైల్ సింగ్ నాయక్, వెంకట్ నాయక్, కుమార్ నాయక్, అఖిల్ నాయక్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆశివయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

అక్కన్నపేట మండల్. ఫిబ్రవరి. మనప్రజా ప్రతినిధి:గ్రామం పంతులు తండా గ్రామ ప్రజలు ఆశీర్వాదం ఇచ్చారుపెల్లి రోజు జరుపుకుంటున్న తిరుపతి నాయక్ స్రవంతి వారికీ ఈ శివరాత్రి రోజున ఆశివయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్సు స్ఫూర్తితో వేడుకుంటున్న. రాకేష్. అమ్మిన. అఖిల్. రాజు. శీను. చింటూ. వీళ్ళందరూ అధ్యర్యంలో పెల్లి రోజు మనస్ఫూర్తితో జరిపారు.





## ఘనంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి జవహర్ నగర్ లో ఘనంగా సేవలాల్ సమితి ఆధ్వర్యంలో సేవలాల్ మహారాజ్ జయంతి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని డీజే ఆట పాటలతో భారీ ర్యాలీ ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా జవహర్ నగర్ సేవాలాల్ సమితి అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడిగా బంజారుల జాతిపితగా భావిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బంజారా అధ్యక్షులు ఆంగోత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు ఆర్ రాజు నాయక్, ఎల్ రాము లాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం చందు నాయక్, ఏం రాజు నాయక్, సంయుక్త కార్యదర్శి ఆర్ శ్రీను నాయక్, ఏ రవీందర్ నాయక్, బి రవీందర్ నాయక్, కోశాధికారి కే చందు నాయక్, ఉమ్మడి కార్యదర్శి బి రెడ్యానాయక్, జే రమేష్ నాయక్, దర్గయ్య



నాయక్, సలహాదారులు సక్రు నాయక్ దశరథ్ నాయక్, చందు నాయక్,రెడ్యా నాయక్, కే సంగ్యా నాయక్ ఎల్ రామ నాయక్, ఎల్ లక్ష్మ నాయక్ బి శ్రీను నాయక్, పి గోపాల్ నాయక్, రమేష్ రాథోడ్, వెంకటేష్ రాథోడ్, గోవిందు చౌహాన్, శంకర్ చోహన్, ఆర్కే సుభాష్, డి శ్రీను నాయక్, ఎల్ రవి నాయక్, ఎం మాన్య నాయక్, డి లక్ష్మణ్ నాయక్, బాదావత్ హనుమంతు, గుగులోతు బాలు నాయక్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనగడ్డం యువ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు.....

ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం ఫిబ్రవరి 15:ఈరోజు మహా శివరాత్రి సందర్భంగా శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయంకు విచ్చేయు భక్తులకు. పెనగడ్డం గ్రామంలో ఉన్న యువ నాయకులు,తిమ్మిగారి చందు, ఆధ్వర్యంలో గుడిమల్లం ఆలయానికి విచ్చేసే భక్తులకు ప్రతి సంవత్సరం లాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయానికి విచ్చేసే భక్తులను దృష్టిలో ఉంచుకొని మార్గమధ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అక్కడికి విచ్చేసినటువంటి భక్తులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి భాను .చంద్ర, మాదాసి జగదీష్, గుబరాజు .సిసింద్రీ, మరియు పిల్లపాలెం.వెంకటేష్ మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి భక్తులకు అన్నదానం చేయడం జరిగింది.



## మహా లింగేశ్వర ఆలయంలో ప్రసాద పండ్ల పంపిణీ చేయడం జరిగింది
## మహా శివరాత్రి పండగను పురస్కరించుకొని

హుస్నాబాద్ ఫిబ్రవరి.// మన ప్రజాప్రతినిధి. 15): హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల గ్రామంలోని శ్రీ మహాలింగేశ్వరస్వామి ఆలయంలో వాసవి క్లబ్ హుస్నాబాద్ గ్రేటర్ మరియు వనిత క్లబ్ హుస్నాబాద్ ల ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు సిరా ప్రసాదం, అరటి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. స్వామి వారి దర్శనానికి వచ్చిన ముస్లిం భక్తులకు ప్రసాదం అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ నూక సంపత్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి మమత, కోశాధికారి మల్యాల రాధిక, గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జె ఎస్ ఆర్

హుస్నాబాద్ ఫిబ్రవరి// మనప్రజాప్రతినిధి. 25): హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా స్వయంభూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె ఎస్ ఆర్ దర్శించుకోవడం జరిగింది. అంతకు ముందు ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు.అనంతరం జె ఎస్ ఆర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.వీరి వెంట బీజేపీ నాయకులు బత్తుల శంకర్ బాబు, కాయిత అరుణ్ రెడ్డి,బత్తుల శంకర్ బాబు,ప్రభాకర్ రెడ్డి,చంద్ర శేఖర్ రెడ్డి,శ్రీనివాన్,నంపత్,రాజు,రాజేందర్,రాం ప్రసాద్,సాయి,శ్రీనివాస్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు



## పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో...
## అన్నదాన కార్యక్రమం.....

ప్రజా ప్రతినిధి ఏర్పేడు మండలం ఫిబ్రవరి 15:మహాశివరాత్రి పార్వదినాన ఏర్పేడు మండలం సదాశివకోన లొ భారీగా తరలివచ్చిన భక్తుల కొరకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమం లో భూపతి నాయుడు, శశి, ధనంజయులు, జై శేఖర్ రాజు, రగుపతి రాజు, రామదాసు, అశ్వద్దామా, గుణాయాదవ్, రాచటి సుబ్రహ్మణ్యం, ఎని రమణ, నారాయణ, సురేంద్ర, రమేష్ నాయుడు , శ్రీధర్ నాయుడు, భాస్కర్, యానాధయ్య, వెంకటముని, మస్తాన్, దామునాయుడు, విజయభాస్కర్ నాయుడు , బుల్లెబ్బ, నాదముని నాయుడు, శివయ్య నాయుడు, చలపతి నాయుడు, లోకరాజు, తదితరులు పాలుగున్నారు.



## కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బొజ్జల

ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:ఈ రోజు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించాం. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్ధించడం జరిగింది. అనంతరం ఎక్కడెక్కడ నుంచో విచ్చేసిన భక్తులను క్యూలైన్ల నందు స్వయంగా వారితో మాట్లాడి ఆలయాల్లోని సౌకర్యాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం భక్తులు మాట్లాడుతూ ఆలయంలో పుష్ప అలంకరణలు చాలా బాగున్నాయని ఎన్నడూ లేని విధంగా స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా తొందరగా దర్శనం కలగడం ఆనందంగా ఉందని క్యూ లైన్ లలో సౌకర్యాలు చాలా బాగున్నాయని వారి ఆనందంతో తెలిపారు



## నీటి సమస్యకు పరిష్కారం ...
## సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమి స్తామని చేగుంట మండలంలోని అనంతసాగర్ సర్పంచ్ వెంకటేశం గారి శ్రీధర్ అన్నారు. ఆదివారం రానున్న వేసవికాలంలో నీటి ఎద్దటి ఏర్పడకుండా ముందస్తుగా గ్రామంలోని 4వ వార్డులో నీటీ సమస్య ఉన్నందున, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం,తన సొంత నిధులతో బోరు వేయించి నేడు ప్రారంభించారు,9వ వార్డ్ లో మోరి సమస్య ఉన్నందున వర్షాకాలంలో కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున అట్టి సమస్యకు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీధర్ మాట్లాడారు. గ్రామస్తులకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, గ్రామ ప్రజలకు. తాగునీరు అందించడం, విధి లైట్ల ఏర్పా టు చేయడం, మురుగు కాల్వ లను శు భ్రం చేయించడం వంటి పనులను చేస్తున్నామ న్నారు. అనంతరం కాలనీవాసులు సర్పంచ్ శ్రీధర్ కి శాల్వా తో సన్మానం చేశారు, ఈ కార్యక్రమం ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



## శివాలయం దారి పున: నిర్వహణ పనులు

నంగనూరు, ఫిబ్రవరి 15 ప్రజా ప్రతినిధి :నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయం వెళ్ళే దారిని భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో





మరమత్తు పనులు చేపించారు దాదాపు రెండు వందల ట్రాక్టర్ల మట్టి పోసి రోడ్ ను నిర్మించారు సర్పంచ్, ఉప సర్పంచ్ పాలక వర్గం ఆధ్వర్యంలో పనుల నిర్వహణ జరిగింది

# ఖేలో ఇండియా రగ్బీ లో సౌత్ జోన్ పోటీలకు జిల్లా నుండి 8 మంది క్రీడాకారిణిలు ఎంపిక కోచ్ కర్ణం గణేష్ రవికుమార్,మల్లేశ్వరి




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు :ఇల్లంతకుంట మండలంలోని వేల్జిపూర్ గ్రామంలో అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకి యూనిఫామ్ లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ నాయిని నవీన్ కుమార్.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం తీసుకుంటున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడి పిల్లలకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.మన గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు పూర్తిగా చేరేలా గ్రామపంచాయతీ తరపున కృషి చేస్తామని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు ప్రతిరోజు పంపించాలని అన్నారు. మన చిన్నారులు ఆరోగ్యంగా,విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డు సభ్యులు గొల్ల కమిటీ మల్లవ్వ శంకర్,సంగెం ముత్తవ్వ,బొల్లారం ప్రసన్న కుమార్, అంగన్వాడీ టీచర్ మంజుల,సహాయకురాలు సత్తవ్వ లు పాల్గొన్నారు.

# సాకినాకలో మిరుమిట్లు గొలిపిన దీపోత్సవం లక్షా ఎనిమిది వేల దీపాలతో వెలిగిన జగన్నాథ ఆలయం



మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల :సాకినాకలోని జై జగన్నాథ మందిరంలో ఆదివారం ఉదయం భక్తిభావం వెల్లివిరిసింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో 1,08,000 (లక్షా ఎనిమిది వేల) దీపాలతో భారీ దీపాలంకరణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాది దీపాల వెలుగుల తో ఆలయ పరిసరాలన్నీ ఆధ్యాత్మిక కాంతులతో నిండిపోయాయి.శివయ్యకు పంచా మృతాభిషే కాలుఅనంతరం పోచమ్మ గుడి భక్తులు మహాశివరాత్రి శుభ సందర్భంగా పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శివయ్యకు పంచామృత అభిషేకాలు చేసి, అనంతరం పోచమ్మ ఆలయంలో కూడా దీపారాధన నిర్వహించి దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.పాల్గొన్న ప్రముఖులుఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పలువురు భక్తులు మరియు కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాపెల్లి సతీష్, యెన్నం పర్శరాము, వావిలాల రాములు, గాలిపెల్లి మల్లేశం, కొంక లక్ష్మణ్, శ్రీగాధీ రాజు, గుజ్జ శ్రీకాంత్, ఇంజాపురం గంగాధర్, వాసాల కైలాసం, విద్యాసాగర్,గుజ్జ హైమావతి, గజ్జెల్లి జ్యోతి, గాలిపల్లి లావణ్యతో పాటు ఇతర మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపోత్సవాన్ని విజయవంతం చేశారు.లోకకళ్యాణార్థం నిర్వహించిన ఈ దీపాలంకరణ భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.

# సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల



హుస్నాబాద్ ఫిబ్రవరి //మన ప్రజాప్రతినిధి.15: అక్కన్నపేట మండలంలోని పంతులు తండా గ్రామపంచాయతీలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు ఆదివారం. భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగ్ బండారు కార్యక్రమం గ్రామ సర్పంచ్ (చిన్న నాయక్.)(రాజు నాయక్.) ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి బోధనలు, ఆదర్శాలను స్మరించుకున్నారు. సేవాలాల్ మహారాజ్ గారి జీవితం త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీకగా నిలిచిందని వక్తలు కొనియాడారు. ఆయన బోధించిన సన్మార్గం, నైతిక విలువలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భోగ్ బండారు అనంతరం ప్రసాద వితరణ చేపట్టి, గ్రామస్తులు పరస్పర సౌహార్ధం, ఐక్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్./ చిన్న.నాయక్./ (రాజు నాయక్.) మాట్లాడుతూ, ఇలాంటి జయంతి ఉత్సవాలు గ్రామంలో సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. భవిష్యత్తులోనూ సేవాలాల్ మహారాజ్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకల్లో విటల్ నాయక్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా:మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాప్రా కుషాయి గూడ డివిజన్లోని కృష్ణారెడ్డి నగర్ బంజారా కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొనిశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్.1739లో రాయలు ఏలిన రాయల సీమలో గుత్తి లో అవతరించిన వర ప్రసాదం సేవాలాల్.సప్త మాతృకల ఆశీస్సులతో దివ్య తేజమై వెలిగిన శక్తి పుంజం సంత్ సేవాలాల్ గారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తో ప్రజలను ఏకం చేశారన్నారు.విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థికరంగాల్లో అభివృద్ధి సాధించాలని, పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడన్నారు.12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలోదీక్షపొంది,జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలో మునిగాడు.తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సబ్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచి,భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడన్నారు.ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి , విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ , ఇతర మతాల్లోకి చేరకుండా, తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతి ని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికి మార్గదర్శకుడన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిలు , కానిస్టేబుల్ జైపాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టిల్లు యాదవ్, మూర్తుజా, ప్రకాష్ రెడ్డి, జై, హీరాలల్ నాయక్ మరియు బంజారా వెల్ఫేర్ & యూత్ నాయకులు గుగులోత్ వెంకటేష్, శేఖర్,జి శంకర్, సురేష్, వినోద్, డి మల్లేష్, జి కుమార్, పి ప్రశాంత్, ఎల్ రమేష్, జే. జయిల్ సింగ్, బి రాజేందర్, ఈ రాజేష్, ఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మం గారి గుడిలో వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజల నిర్వహణ



నంగునూరు, ఫిబ్రవరి 15 ప్రజా ప్రతినిధి :నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మం గారి గుడిలో వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు వంగ రాజేశ్వర్ రెడ్డి కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతు మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక శక్తిని, మనోబలాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ఉండాలని, పరమేశ్వరుని కృప అలగే బ్రహ్మం గారి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# గంగాధర క్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



మన ప్రజాప్రతినిధి/మనకొండూరు :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో మహాశివరాత్రి జాతర మూడు రోజుల పాటు కనుల పండుగగా నిర్వహించారు. శనివారం రుద్రహోమం, గణపతి పూజతో పాటు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం పటిక లింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు.సాయంత్రం పూర్వ వీధిలో శివపార్వతుల ఊరేగింపు నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమాలు గంగాధర క్షేత్ర వ్యవస్థాపకుడు మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ జాతరలో గ్రామస్తులు, పాలకవర్గం సభ్యులు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో పగడ్బంది భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లు



ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం :శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న శివరాత్రి మహాఘట్టాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., భద్రతా బందోబస్తు మరియు ట్రాఫిక్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పగడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్య సూచనలు.- టెంపుల్ ఇన్‌సైడ్ మరియు అవుట్‌సైడ్ ప్రాంతాల్లో ఎస్పీ స్థాయి అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణ చేపట్టడం.- సెక్టర్ల వారీగా విధులు కేటాయించి ఎంట్రీ‌ఎగ్జిట్ పాయింట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయడం.- తొక్కిసలాట పరిస్థితులు తలెత్తకుండా రద్దీ నియంత్రణకు ప్రత్యేక క్యూలైన్లు, మార్గదర్శక ఏర్పాట్లు చేయడం.- ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించడం.- రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా ఎయిరియల్ మానిటరింగ్ నిర్వహించడం.- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అన్ని సెక్టర్ల పరిస్థితులను రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడం.- ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, అత్యవసర సేవల సమన్వయం పటిష్టంగా నిర్వహించడం.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు, హైవే పేట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రద్దీ సమయాల్లో అదనపు పోలీసు సిబ్బందిని మోహరించి ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని ఆదేశించారు.ప్రయాణికులు, భక్తులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు.అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని మహాశివరాత్రి వేడుకలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను భక్తులు గౌరవించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (లా & ఆర్డర్) శ్రీ రవి మనోహర్ , అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీ నాగభూషణం , ఈఓ శ్రీ బాపి రెడ్డి , ఆర్డీఓ శ్రీ భాను ప్రకాష్ , డిఎస్పీ శ్రీ మూర్తి .మరియు బందోబస్తుకు వచ్చిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సి హెచ్ శ్రీనివాస్ రెడ్డికి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక అందజేత



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 15:చేగుంట మండలం, మాక్కరాజ్ పేట గ్రామం లోని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ సభ్యులు ఆదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో త్వరలో నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరగా, సానుకూలంగా స్పందించి ఆహ్వానాన్ని స్వీకరించారు